# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

05 శుక్రవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


## నిజం గెలవాలిలో.. నారా భువనేశ్వరి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: తండ్రి పదవిని పంచుకోవడం కోసం రాజకీయ పార్టీలు పెట్టేవారు, తండ్రి ఆస్థిలో వాటా కోసం రోడ్డెక్కిన వారున్న ప్రస్తుత పరిస్థితుల్లో తండ్రికి దివంగత మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామా రావు పేరు మీద ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి గత 28 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా వరద బాధితులను ఆదుకుంటూ, రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యాలయాలు, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్టీఆర్ ఆరోగ్యరథాల ద్వారా వైద్యసేవలు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, బాలికలకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్స్, పేదప్రజల కోసం పలురకాల సేవా కార్యక్రమాలతో తన పని తాను చేసుకుంటూ పోతున్నానని

మిగతా 5 లో

## ఒక్క ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

### ముక్క రూపనంద రెడ్డి..



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఒకే పార్టీని ఎన్నో సంవత్సరాలుగా గెలిపిస్తున్నారని అయితే అభివృద్ధి లేదని ఈ విషయం నియోజకవర్గ ప్రజలకు తెలుసని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విజయ కన్వెన్షన్ హాలు నందు నియోజకవర్గ నాయకులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిమంది పాల్గొన్న అభిమానులు పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను గెలిపించి చంద్రబాబునాయుడుకు, పవన్ కళ్యాణ్ కు బహుమతిగా ఇస్తానని అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో అభివృద్ధి సూన్యంగా ఉందని బస్టాండు పరిశ్రమలు ఏమి రాలేదని నాలుగు సార్లు ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించారని ఈ విషయాన్ని ఒక్క మారు పక్కనపెట్టి తమ అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని మనస్ఫూర్తిగా నియోజకవర్గ ప్రజలను వేడుకుంటున్నానని ఆయన అన్నారు. రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అభివృద్ధి ప్రధాత అని ఆయనను గెలిపించుకుని రైల్వే కోడూరు నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధికి శ్రీకారం చుడుతామని ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని ఆయన అన్నారు. అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రాజు, తాతంశెట్టి నాగేంద్ర, ముక్కా సాయి వికాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మలిశెట్టి, మురళీధర్ గౌడు, కోట సుబ్బరాయుడు ముకరం చాంద్, కట్ట గుండయ్య నాయుడు , పుష్పలత, అనిత దీప్తి , వాణి, మెహతాజీ బేగం, కట్ట బాలాజీ తో పాటు కోడూరు, చిట్వేలి, పెనగలూరు ,ఓబులవారిపల్లి , పుల్లంపేట. తదితర ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి ధీటుగా

# రాజంపేటను అభివృద్ధి చేస్తా

-వైద్య కళాశాలను రాజంపేటకు తీసుకొస్తా

-పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో సుగవాసి



రాజంపేట. మేజర్‌న్యూస్ :తాను గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రం రాయచోటికి ధీటుగా రాజంపేటను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, మదనపల్లికు తరలివెళ్లిన వైద్య కళాశాలను రాజంపేటకు తీసుకు వస్తానని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఏ.బి చంద్రారెడ్డి గార్డెన్స్ నందు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫించా డ్యాం తెగిపోయి ఆ నీరు ఒకసారిగా అన్నమయ్య డ్యామ్ పై పడటంతో ప్రాజెక్టు తగ్గిపోయి పరివాహక ప్రాంతాలను తుడిచిపెట్టుకు పోయిందని, అధికార వైసీపీ పార్టీ వరద బాధితులకు నేటికీ సంపూర్ణ సహకారం అందించలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదట ఫించా, అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రాజంపేట మండలంలో అధిక శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉండడం చేత సాగునీరు లేక గల్ఫ్‌కు వలసలు పోతున్నారని, వలసలను అరికట్టేందుకు సాగు, తాగునీరు అందించి వ్యవసాయదారిత పరిశ్రమలు తీసుకొచ్చి వలసలు నియంత్రిస్తానని తెలియజేశారు. రాజంపేటలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని నియోజకవర్గంలో టీడీపీ విజయ ఢంక మోగించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు కూడా తన గెలుపుకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల పై గ్రామదర్శిని



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన కలసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో కలసపాడు టౌన్ లో గురువారం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చిరంజీవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో అందరు కలిసి మెలిసి ఉండాలని ఎవరి ఓటును వారు విని యోగించు కోవాలని ప్రలోభాలకు, లొంగకుండా మద్యానికి, డబ్బులకు, ఇతరులు నాయకుల ఒత్తిడికి దూరంగా నిర్భయంగా ఓటు వేసుకోవాలని తెలి పారు. మిమ్మల్ని బెదిరింపులకు దిగినట్లు,ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు .అనంతరం పోలింగ్ బూత్ ను పరిశీ లించారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అక్రమా లకు సారా, బ్రాందీ ల కోసం జీవితాలను నాశనం చేసుకో వద్దని హెచ్చరించారు ఈ కార్య క్రమంలో ఏఎస్ఐ నాగేంద్ర హెడ్ కానిస్టేబుల్ నాగార్జున కాని స్టేబుల్ రాజకుమార్ జగదీష్ సురేష్ రవితేజ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వస్తే 4వేలు ఫించన్ - యువనేత నామా వేమకుమార్



వేంపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వృద్ధులకు, వితంతువులకు రూ. 4 వేలు ఫించన్ అందిస్తామని ఆ పార్టీ యువనేత నామా వేమకుమార్ అన్నారు. గురు వారం వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి నిభం దనలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఎన్నికల కమిషన్ వాలంటీర్లను దూరంగా ఉంచాలని ఆదేశిస్తే టీడీపీపై బురద చల్లడం సిగ్గు చేటన్నారు. సిఎం జగన్ కాంట్రా క్టర్లకు డబ్బులు పంపిణీ చేయడం వల్ల ఖజానా ఖాళీ అయిందని, దీంతో లబ్దిదారులకు ఫించన్ పంపిణీ చేయక టిడిపి పై ఎదురుదాడికి దిగారన్నారు. టిడిపి ప్రకటించిన సూపర్ 6 పథకాలు ప్రజల్లో మంచి స్పందన లభించిందని, వైకాపా జీర్ణించుకోక పోతుందన్నారు. రానున్నది ప్రజా ప్రభుత్వ మేనని, చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజాభివృద్ధి సాధ్య పడుతుందని తెలిపారు.

## 6న జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ ఎంపికలు..

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలో 6 తేదీ అనగా శనివారం శారదా స్కూల్ క్రీడా మైదానంలో జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అండర్.14 అండర్.17 జిల్లా బాల,బాలికల జట్టులు ఎంపిక చేస్తున్నట్టు టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి షైక్ షాహీదా సంయుక్త కార్యదర్శి షైక్ నజీర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని. ఒంగోలు లో 14 వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు తమ ఆధార్ కార్డ్ తో హాజరు కావాలని ఎంట్రీ అండర్.14 బాల, బాలికల రూ 100/-అండర్.17 బాల, బాలికలకు రూ 200/- ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 6309715324,8179401437 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం, సోంపల్లి పంచాయతీ, చిటమిరెడ్డిగారిపల్లి సమీపంలోని కోతలగుట్ట వద్ద వేపాలబీడు అటవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి (50) మూడు రోజుల క్రితం మృతి చెందినట్లు వీఆర్వో బి.రజిత ములకలచెరువు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ఈ వ్యక్తి గురించి ఎవరికైనా తెలిస్తే ములకలచెరువు సీఐ 9440796720, ఎస్సై 9440900715 నెంబర్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నల్లేరు విశ్వనాథరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- బుర్రి రాజగోపాలయ్య



అట్లూరు, మేజర్‌న్యూస్:బద్వేల్ నియోజకవర్గ వైసీపీ అదనపు సమన్వయ కర్త నల్లేరు విశ్వనాధ రెడ్డి కి ఆయన జన్మదినం సందర్భంగా గురువారం ఉదయం పోరుమామిళ్ల లోని ఆయన నివాసం లో అట్లూరు మండలం, బోడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, జాతీయ బీసీ సంఘం కడప జిల్లా అధ్యక్షుడు బుర్రి రాజగోపాలయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఆయనను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సుదీర్ఘకాలం రాజకీయాల్లోనే ఉండి బద్వేల్ ప్రజలకు ప్రజా సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్య క్రమంలో ఆయన వెంట వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలుగు స్కాలర్ మనోహర్ కు వైవీయూ డాక్టరేట్



కడప వైవీయూ మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖ స్కాలర్ స్కాలర్ పిల్లిముక్కల మనోహర్ కు వై వి యు డాక్టరేట్ ను ప్రకటించింది. తెలుగు శాఖ ఆచార్య జి. పార్వతీ పర్యవేక్షణలో "రాయలసీమ నవల - దళిత జీవన చిత్రణ ( 1981 నుండి 2015 వరకు)"అనే అంశం పై పరిశోధన చేసి రూపొం దించిన సిద్ధాంత గ్రంధాన్ని విశ్వ విద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. వైవియు ఉపకులపతి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గ దర్శకంలో నియమి తులైన నిపుణుల బృందం మనోహ ర్ రూపొం దించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు మనోహర్ కు డాక్టర్ ప్రొసీడింగ్స్ ను వైవియూ పరీక్ష నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. స్కాలర్ మనోహర్ రాసిన పలు పరిశోధన పత్రాలు జర్నల్స్ లో ప్రచురిత మయ్యాయి. ఈ సందర్భంగా పరిశోధకుని వైవియూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, కులసచివుల ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి,ఉప ప్రధానాచార్యులు షావలిఖాన్ తెలుగు శాఖ ఆచార్యులు, పరిశోధనక విద్యార్థులు అభినందించారు.

## ఎన్నికల ప్రచారంలో జై భారత్ నేషనల్ పార్టీ



కడప సిటి మేజర్‌న్యూస్: జై భారత్ నేషనల్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి దాసరి రవిశంకర్ గురువారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేముల మండ లం పరిధిలోని వేల్పుల , వేముల, కొత్త పల్లె, చింతల జూటూరు గ్రామాల్లో పర్యటిం చినట్లు ఆ పార్టీ ఆ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి రవి శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు పార్టీ మేనిఫెస్టో ప్రకారం మహిళలకు, వృద్ధులకు, విద్యా ర్థులకు, నిరుద్యోగులకు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ మేలు చేస్తుం దని ఆయన చెప్పారు గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతామన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని దాసరి రవిశంకర్ తెలిపారు

## అందుల ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో ఉన్న కచేరీ రోడ్ శ్రీ వీర అంధుల ఆశ్రమం లో తిరుపతి జిల్లా రేణిగుంట మండలం అత్తూరు గ్రామం రేణిగుంట మండలం వాస్తవ్యులు ముచ్చేలి మునిరామి రెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా. గురువారం ఆయన పెద్దల్లుడు మల్లం హరి కృష్ణ రెడ్డి , కూతుర్లు శ్రావణి, సంధ్య మనవరాలు గీతా న్విత మనవళ్ళు రుద్రవీర్ వెంకటపతి, కియాన్ష్ రెడ్డి ఆశ్రమం నిర్వాహకులకు నిత్యవసరుకులను అంద జేశారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అనాధాశ్రమాలకు ఆయన జ్ఞాపకార్ధంగా సహాయాన్ని అందిస్తున్నా మని పేర్కొన్నారు.

## తాగునీటి సమస్యలపై అప్రమత్తంగా ఉండండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్.



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాలలో తాగునీటి సమస్యలపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరిష్కారానికి కృషి చేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ హెచ్చరించారు. గురువారం ఆయన తంబళ్లపల్లె మండలం లోని ఎర్రసానిపల్లి పంచాయతీ వక్కావారిపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి సమస్యపై ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో కలియ తిరుగుతూ తాగునీటి సరఫరా బోరు నీటిని పరిశీలించి సమస్యపై తీవ్రంగా స్పందించారు. గ్రామం లో తాగునీటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కృష్ణమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ ను ఆదేశించారు. అనంతరం మండలంలోని బలకవారిపల్లె, ఇట్నేని వారి పల్లి గ్రామాలలో తాగునీటి సమస్యలు తన దృష్టికి వచ్చేయని అధికార యంత్రాంగం ఆయా గ్రామాలలో తాగునీటి సమస్యలు పరిష్కారానికి అదనపు బోర్లు మంజూరు తాత్కాలిక ఉపశమనం కోసం గ్రామాలకు సమీపంలోని ప్రైవేట్ బోర్ల నుండి నీటి సరఫరా లేదా ట్యాంకర్లతో నీటి సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చుడానికి కృషి చేయాలని అధికారులకు సూచిం చారు. వేసవి కాలం దృశ్య మండలంలోని సచివాలయాల పరిధిలోని పంచా యతీలలో గల మారుమూల గ్రామాలలో తాగునీటి ఎద్దడి పై సంబంధిత పంచాయతీ కార్యదర్శిలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేసి అప్రమత్తంగా ఉండాలని సమస్య దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. తాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండలంలో తాగునీటి సమస్యల వివరాలతో పాటు సచి వాలయాల పరిధిలో జరిగిన పెన్షన్ పంపిణీ, లబ్ధిదారులకు సచి వాలయాల వద్ద ఏర్పాటుచేసిన సౌకర్యాలు పై ఎంపీడీవో కృష్ణమూర్తి ని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట మదనపల్లి ఆర్డిఓ హరి ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రషీద్ ఖాన్, తాసిల్దార్ బ్రహ్మయ్య, ఈ ఓ ఆర్ డి దిలీప్ కుమార్ నాయక్, వీఆర్వో పూజారి వెంకట రమణ, మాధవరెడ్డి, మండల స్థాయి అధికారులు, కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలు మెచ్చిన నేత బాబాసాహెబ్ అంబేద్కర్: డాక్టర్ సోహైల్



కడప కల్చరల్, మేజర్‌న్యూస్:జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లె కొండు సంపత్ కుమార్ మరియు చైతల్య ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు లో భాగంగా పాత కడప లో మహిళలు కు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు ఇందుకు సంబందించిన బహుమతులను ప్రముఖ వైదులు కీ. శే. డాక్టర్ ఖలీల్ బాషా కుమారుడు డాక్టర్ సోహైల్ ముఖ్య అతిధిగా పాల్గొని అంద జేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ దేశానికి భారత రాజ్యాంగం అందించిన హక్కుల ప్రధాత అంబేద్కర్ అయన అన్ని వర్గాలకు చెందిన వారు ప్రపంచం మెచ్చిన నేత అయన ప్రసాదించిన రాజ్యాంగము ద్వారానే నేడు పరిపాలన సాగుతోంది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన సభ్యులు స్థానికులు పాల్గొన్నారు

## బీటెక్ రవి శిఖండి రాజకీయాలు మానుకో



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్:అవినాష్ రెడ్డికి ఉన్న క్రేజ్ ప్రజా ఆదరణ చూసి ఓర్వ లేక బీటెక్ రవి పిచ్చి పట్టి ఆరోపణలు చేస్తూ ఉన్నారు. బీటెక్ రవి శిఖండి రాజకీయాల మానుకో అని వైసీపీ నాయకులు హెచ్చరిస్తున్నారు. బీటెక్ రవికి అవినాష్ రెడ్డి నాయకత్వాన్ని చూసి భయం పట్టుకుంది, కలలో కూడా అవినాష్ రెడ్డి గుర్తుకు వస్తున్నారు అని అవినాష్ రెడ్డి ఎక్కడ వెళ్లిన జనం నీరాజనం పడుతున్నారు మరి బీటెక్ రవికి కనిపించకపోవడం ఆయనకు కళ్లకు పట్టిన కావరమో లేక కళ్ళకు కలక నో అర్థం కావడం లేదు అని అంటున్నారు.మొదట బీటెక్ రవికి ప్రజా క్షేత్రంలో డిపాజిట్ వస్తుందో రాదో అని దాని మీద దృష్టి పెట్టాలని అంటున్నారు. వివేకా నంద రెడ్డిని కిరాతకంగా చంపిన దస్తగిరి కి బీటెక్ రవి కి ఉన్న సంబంధాల గురించి కూడా పులివెందుల ప్రజలకు చెపితే బాగుంటుంది. సునీత, షర్మిల తో రహస్య ఒప్పందం చేసుకొని వారితో బీటెక్ రవి చంద్రబాబు నాటకాలు ఆడిస్తున్నారు అని అంటున్నారు.బీటెక్ రవి కి కనీసం పార్టీ క్యాడర్ కూడా మద్దతు పలికే పరిస్థితి లేదు అని , ప్రజలంతా ఏకపక్షంగా వైఎస్సార్సీపీ వైపే ఉన్నారు.ప్రతి సారి వివేకా కేసు అంటూ అవినాష్ రెడ్డిని వ్యక్తిత్వ హననం చేస్తున్నారు అని సిగ్గు శరం ఉంటే ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేసి డిపాజిట్ ఓట్లు సాధించుకో పులివెందుల చుట్టూ ఉన్న గ్రామాల్లోకి పోతే పింఛన్లు అందని వృద్ధులు వికలాంగులు బీటెక్ రవి పై చెప్పులతో విసిరేసే పరిస్థితి నెలకొందని అంటున్నారు.మీతో రాజకీయ ఆర్థిక లాలూచీ పడ్డ షర్మిల సునీత తప్ప వైఎస్ కుటుంబంలో ఎవ్వరు కూడా అవినాష్ రెడ్డి పై ఆరోపణలు చేయలేదు. చనిపోయిన వైఎస్సార్‌ను, తల్లి ప్రేమ ను కూడా రాజకీయంగా వాడు కొని బురద చల్లే శిఖండి రాజకీయాలు మానుకోవాలని ప్రతి సారి ప్రజల తరుపున ప్రశ్నిస్తున్న అని చెప్పే బీటెక్ రవి పులివెందుల ప్రజలకు ఏమి మంచి చేశారో ముందు చెప్పాలని అన్నారు.ఎమ్మెల్సీ గా గెలవడానికి బీటెక్ రవి ఎంత ఖర్చు పెట్టారు ఎలా గెలిచారు అన్నది రాష్ట్రం మొత్తం తెలుసు. ఎన్నికల ముందు వ్యక్తిగత ఆరోపణలు,పదె పదే వ్యక్తిత్వ హననం కు పాల్పడుతూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసే బీటెక్ రవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడు అని రిటర్నింగ్ అధికారి కూడా అనర్హత వేయాలని కోరడం జరుగుతుంది అని వైసిపి నాయకులు అన్నారు.

## లబ్ధిదారులకు తప్పని పెన్షన్ కష్టాలు

### నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలతో వాలంటీర్లు పెన్షన్ల పంపిణీకి దూరమవడంతో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సచివాలయాలలో పెన్షన్లు పంపిణీ చేయాలని నిర్ణయించి బుధవారం సాయంత్రం నుంచి సచివాలయాలలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం ప్రారంభించారు అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఉదయం 9 గంటలకు పెన్షన్లు పంపిణీ ప్రారంభించాల్సి ఉండగా 10 గంటల వరకు మండల పరిధిలోని పలు సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ ప్రారంభం కాలేదని లబ్ధిదారులు వాపోయారు. మండల కేంద్రమైన ఖాజీపేట గ్రామ సచివాలయం-2 నందు పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, పెద్దఎత్తున గ్రామ సచివాలయానికి ఉదయం ఏడు గంటలకే చేరుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పింఛన్ కోసం వచ్చిన లబ్ధిదారులకు కనీస అవసరాలైన త్రాగునీరు కానీ,వేసవి కాలం కాబట్టి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న కారణంగా కనీసం షామియానా కూడా ఏర్పాటు చేయకపోవడంతో లబ్ధిదారులు మండిపడ్డారు. 9 గంటల నుండి ఇవ్వాల్సిన పింఛన్లు ఏకంగా 10:45 నిమిషాలకు మొదలు పెట్టారు. సిబ్బంది ఆలస్యంగా రావడంతో పాటు ఉదయం నుండి వేచి చూస్తున్నా లబ్ధిదారులు ఒక్కసారిగా అందరూ సచివాలయం లోకి తోసుకుంటూ వెళ్లడంతో ముద్దులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పింఛన్ల పంపిణీ విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఏర్పాట్లు చేయాలని లబ్ధిదారులు కోరారు

## బీసీల అభివృద్ధి సంక్షేమం టిడిపితోనే సాధ్యం

### దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్: పెద్దతిప్పసముద్రం మండలంలో తంబళ్లపల్లి టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ప్రచార సమన్వయ కర్త సీడ్ మల్లికార్జున నాయుడు పర్యవేక్షణలో మండల టీడీపీ అధ్యక్షులు ఆనంద రెడ్డి,పాలగిరి సిద్ద ఆధ్వర్యంలో మరియు తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి కందుకూరు స్థానిక ఫంక్షన్ హాల్ లో జయహో బిసి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మేనిఫెస్టోలో పది అంశాల బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. ప్రతి కార్యకర్త ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన బీసీ డిక్లరేషన్ అంశాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లి సవివరంగా వివరించి వాటిని ఓట్ల రూపంలో రూపంలో మలచడంలో ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలం లోని గొల్లపల్లి, అగ్రహారం, పాత కందుకూరు గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల బీసీ నాయ కులు తంబళ్లపల్లె నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, బూర్లపల్లి కె.శ్రీనివాసులు రెడ్డి,సంపతికోట కిట్టన్న,తలారి మంజునాథ్,మదన్ మోహన్ రెడ్డి, పాత కందుకూరు సీన, పులికల్లు శాస్త్రి, సిద్దయ్య, వెంకటేష్, ఆచారి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ ప్రాణ ప్రతిష్ట



సుండుపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాయవరం పంచాయతీ ఎగువ జంగంపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయం లో సీతారామ విగ్రహ ప్రతిష్ట లో భాగంగా గురువారం సీతారామస్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది గ్రామంలో నూతనంగా ఆలయం నిర్మించి సీతారామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టి గురువారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు అనంతరం 10 గంటలకు సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల కళ్యాణాన్ని నిర్వహించారు తదుపరి కళ్యాణమనంతరం అన్నదానం వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త నాగ తులసయ్య వారి కుటుంబ సభ్యులతో పాటు ఏ గువ జంగంపల్లి గ్రామస్తులు సకారంతో నిర్వహించారు ఈ ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల నుండి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర ప్రసాదాలు స్వీకరించారు

## బొలెరో ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మెజర్‌న్యూస్ : బొలెరో వాహనం బైకును ఢీకొని ఓ యువ కుడు తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ సంఘటన గురువారం బోయ కొండలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. చౌడేపల్లి మండలం, కురవ పల్లెకు చెందిన లోకేష్ (26) సొంత పనిమీద బైకులో మదనపల్లికి వచ్చాడు. పని ముగించు కుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యంలోని బోయ కొండ, షికారి పాలెం వద్ద మలుపులో టెంపో వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డ లోకేష్ ను వెంటనే 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు



చెన్నూరు, మేజర్‌న్యూస్ :వాలంటీర్ వ్యవస్థకు తెలుగు దేశం పార్టీ వ్యతిరేకం కాదని రాజకీయాలు చేసే వాలంటీర్ కు టీడీపీ వ్యతిరేకమని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు.గురువారం టీడీపీ కార్యాలయంలో మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ టీడీపీ వాలంటీర్లకు వ్యతిరేకమని వారిని రెచ్చ గొట్టి వైసీపీ లబ్ధి పొందాలని చూస్తుందన్నారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్ల న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వం ఉద్యోగులు పెన్షన్ పంపిణి చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు కాని వాలంటీర్లు కాదు అని ఎలక్షన్ కమీషన్ ఆదేశించిందన్నారు.ఎన్టీఆర్ వృద్ధులకు పెన్షన్ పథకాన్ని 35 రూ లతో ప్రారంబిస్తే చంద్రబాబు నాయుడు దాని 200 రూ నుండి 2000 రూ చేశాడన్నారు.గ్రామ వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల ఉద్యోగులు ఉన్నారని ఒక ఉద్యోగి రోజుకు 20 మందికి పెన్షన్ పంచుతే రెండు రోజుల్లో పూర్తవుతుందని స్పష్టం చేశారు.ఏడాదికి 250 రూ పెంచి ఐదు సంవత్సరాలలో జగన్ మోహన్ రెడ్డి 1000 పెంచారని టీడీపీ ప్రభుత్వం వచ్చాక 4000/- రూ పెన్షన్ పెంచుతామన్నారు. వృద్ధాప్య పెన్షన్ విషయంలో జగన్ సర్కార్ నీచ రాజకీయాలు చేస్తుందని తెలిపారు.టీడీపీ ప్రభుత్వంలో 2000 రూ పెన్షన్ ఇస్తూనే పేదవాడికి 5 రూపాయలకే అన్నా కాంటీన్ ద్వారా కడుపు నింపామన్నారు. నాలుగు రోజులవుతున్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవన్నారు.ప్రతిపక్షాలను దూషించడానికే వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు పంచలేదన్నారు.ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శివారెడ్డి,డా.ఆదర్శ రెడ్డి,బీసీ అధ్యక్షులు ఆటో బాబు,చలపతి, షబ్బీర్ హుస్సేన్,బాషా,భవాని ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల గుర్రప్ప స్వామి జాతర



వాల్మీకిపురం, మేజర్‌న్యూస్ :వాల్మీకిపురం మండలం మంచూరు గ్రామ పంచాయతీ పెరుమల్లయ్య గారి పల్లి నుంచి పుల్లేటి చెరువు పల్లికి ఘనంగా ఊరే గింపుతో, భక్తి శ్రద్ధలతో, పూజా కార్యక్రమాలతో, డ్రమ్స్, వాయిద్యాల నడుమ శ్రీ బాల గుర్రప్ప స్వామివారిని తీసుకువచ్చారు. ఆ తరువాత సాయంత్రం లంకిపల్లి వారి కుటుంబ సభ్యులు తరపున అన్నదాన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ ప్రజలు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఇలవేల్పు ఆరాధ్య దైవమైన బాల గురప్ప స్వామి రాకతో గ్రామంలోని ప్రజలు భారీ ఎత్తున పూజా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 8 గంటలకుఈ కార్యక్రమానికి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి శ్రీమతి నల్లారి తనూజ రెడ్డి విచ్చేసి అతిత్యం స్వీకరించి దేవుని సన్నిధి లో సాంప్రదాయబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రంలో టీడీపీ, జనసేన కార్యకర్తలు, భక్తాదులు, పుల్లేటిచెరువుపల్లి గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెట్టు పై నుంచి పడి రైతుకు తీవ్ర గాయాలు

మదనపల్లి క్రైమ్.మేజర్‌న్యూస్ :చింతకాయల కోయడానికి జెట్ ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. నిమ్మనపల్లి మండలంలో గురువారం జరిగిన ఘటనపై బాధితుని కుటుంబీకుల కథనం.. మండలంలోని తవ్వళం పంచాయతీ, ఉప్పరపల్లి కు చెందిన రైతు చలపతి (49) ఊరికి సమీపంలోని వ్యవసాయ పొలం వద్ద చింతచెట్టు ఎక్కి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి కాళ్లు నడుము విధిగి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని గుర్తించిన స్థానికులు వెంటనే అతన్ని చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి పెరిగేని వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు.

## రంజాన్ పవిత్ర పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

### యువ నాయకులు ఆదిత్య రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :పోరుమామిళ్ల పట్టణంలోని ఉస్మాన్ అలీ మదరస నందు గురువారం బద్వేల్ పట్టణంలోని మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో 175 మందికి ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండుగకు కావలసిన నిత్యవసర వస్తువులు, బియ్యం తదితర సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాస్క్ కమిటీ అధ్యక్షులు అల్లాబకష్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులందరూ సుఖ సంతోషాలతో పండగ జరుపుకోవాలని ఆయన కోరారు. పోరుమామిళ్ల, బద్వేల్ పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు సోదర భావంతో ఐక్యమత్యంతో ఆనందంగా సంతోషంగా ఈ పండగను జరుపుకోవాలని బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఆదిత్య రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల వైస్ ఎంపీపీ సి భాష, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవి, నరసింహులు, కో ఆప్షన్ నెంబర్ అల్లా, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, బద్వేల్ పట్టణ ముస్లిం సోదరులు మౌలాలి మరియు ఉమా ట్రావెల్స్ మహబూబ్ బాషా, జెసిబి ఖాదర్ బాషా, ఎస్.కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో పెన్నానగర్‌లో ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం సోములవారిపల్లె పంచాయితీ పెన్నానగర్‌లో 4వ ఎంపీటీసీ, 5వ ఎంపీటీసీ పరిధిలో వైకాపా శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికిన ఎంపీపీ శేఖర్ యాదవ్ , సర్పంచ్ ప్రశాంతి, ఉప సర్పంచ్ మార్తల కృష్ణ రెడ్డి, 4 వ ఎంపీటీసీ మహబూబ్ బాషా, 5వ ఎంపీటీసీ సుభాష్ చంద్ర బోస్, పెన్నా నగర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అపూర్వ ఆదరణ చూపించిన సోములవారిపల్లె పంచాయితీ పెన్నా నగర్ ప్రజలు. సోముల వారిపల్లె పంచాయితీ పెన్నా నగర్ లో రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మరొక సారి తనను ఎమ్మెల్యేగా, వైయస్ అవినాష్ రెడ్డిని పార్లమెంటు సభ్యుడుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

# నగర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## నగర కమీషనర్ జి.ఎస్.ఎస్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కోర్టు, గురుకుల్ విద్యాపీఠ్, ఎస్‌బిఐ కాలనీల్లో జరుగుతున్న పనులను కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విజిట్ లో భాగంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి చర్చించారు గురుకుల విద్యాపీఠ్ వద్ద స్ట్రోమ్ వాటర్ వర్క్స్ పనుల నాణ్యతను పరిశీలించి పనుల పురోగతిని వేగ వంతం చేయాలని చెప్పారు. డస్ట్ వెట్ మిక్స్ వేసి గ్యాప్స్ ఫిల్ చేయు విధంగా చర్యలను చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు.డ్రైన్ ప్రారంభంలో ప్లాస్టిక్ చెత్త చేరకుండా మెష్ ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.పోలింగ్ స్టేషన్ సమీపంలోని జరుగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని పోలింగ్ స్టేషన్లకు వచ్చే పౌరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు చెప్పారు. మ్యాన్ హెూల్స్ పరిశీలించిన కమిషనర్ మెన్ హెూల్స్ అన్నిటిని చెక్ చేసి అందులో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ సిఎన్డి వేస్ట్ వెంటనే క్లియర్ చేయించాలన్నారు ఆర్టిసి గ్యారేజ్ వద్ద జరుగుతున్న ట్రైన్ పనులను పనులను పరిశీలించిన కమిషనర్ అక్కడ జరిగిన పనులలో భాగంగా సరైన ఎర్త్ వర్క్ చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా నాగార్జున స్కూల్ దారిలో ఉన్న డ్రైన్ నిండిపోయి రోడ్డుపైకి మురికి నీరు ప్రవహించ డాన్ని కమిషనర్ గమనించారు గల్ఫర్ మిషన్ ద్వారా క్లియర్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ వారికి సూచనలు ఇచ్చారు స్లాబ్ సరైన క్యూరింగ్ చేయాలని, పనులు పూర్తైన తర్వాత చెత్తాచెదారాన్ని తొలగించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. పనులు పూర్తిఅయిన తర్వాత రోడ్డును సక్రమంగా పునరుద్ధరిం చాలని ఆదేశించారు. స్టేట్ గెస్ట్ హౌస్ ఆఫీసర్స్ క్లబ్ ముందు



ఉన్నటువంటి ట్రైన్ పై స్లాబ్స్ వెంటనే ఏర్పాటు చేసి పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను కాంట్రాక్టర్ వారికి సూచనలను ఇచ్చారుఎస్బిఐ పార్క్ వద్దనుండి ట్రైన్ పనులను ఆయన పరిశీలిం చారు పనులను వేగవంతం చేయాలని స్లాబ్ ఏర్పాటు పనులను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఫోన్ షిఫ్టింగ్ అవసరమైన చోట ఎల్.సి పద్ధతి ద్వారా విద్యుత్ పోల్స్‌ను మార్చాలని అధికారులకు ఆదేశించారు, డ్రైన్ రోడ్డు లెవెల్ కి మ్యాచ్ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం 47వ డివిజన్ నందు పెన్షన్ పంపిణీ విధానాలనుపరిశీలించారు.అనంతరం ఇంజనీరింగ్, కాంట్రాక్టర్ల సమావేశంలో పాల్గొని స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ తాగునీటి సంబంధిత సమస్యలపై చర్చించారు.

## ఎన్నికల ఆదేశాలు భేఖాతర్

### అవ్వ,తాతల చేతిలో సిఎం చిత్రంతో కూడిన ఫోటో



సిద్ధవటం,మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం మాధవరం గ్రామ సచివాలయం-2 నందు గురువారం అవ్వ తాతలు ప్రతినెలా అందించే పింఛన్ కోసం వృద్ధులు వికలాంగులు భారీ ఎత్తున గ్రామ సచివాలయానికి చేరుకున్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వాలంటరీ వ్యవస్థ పక్కన పెట్టడంతో గ్రామ సచివాలయంలో పెన్షన్ అందిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పింఛన్ కోసం ఉదయం 8 గంటల నుండి వేచి చూశారు. పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు వికలాంగుల చేతుల్లో జగన్ ఫోటోతో ఉన్న పింఛన్ బుక్కులు దర్శనమిచ్చాయి. సిబ్బంది రావడంతో ఒక్కసారిగా అందరూ గ్రామ సచివాలయంలోకి జగన్ ఫోటోతో ఉన్న పాసుబుక్కులతో సచివాలయంలోకి వెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ప్రజా సంఘాల ఆగ్రహం వ్యక్తం చేశాయి. పై సంఘటనపై విచారణ జరపాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరణ కోరగా మాధవరం గ్రామ సచివాలయం2 నందు జరిగిన విషయంపై ముఖ్యమంత్రి చిత్రపటంతో కూడిన పింఛన్ పాసుబుక్కులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## నీటి సమస్య పరిష్కరిస్తాం

### మహబూబ్ నగర్లో ఎన్నికల ప్రచారం

### వైయస్సార్ పార్టీ యువనేత భరత్ రెడ్డి



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీ మహబూబ్ నగర్ వీధిలో వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారం లో భాగంగా రాజంపేట నియోజకవర్గ యువనేత భరత్ రెడ్డి ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఆ ప్రాంత మహిళలు నీటి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వైయస్సార్ పార్టీ ప్రజా సమస్యలపై ఎప్పుడు ముందుంటుందని ,ప్రతి ఒక్కరూ రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి గెలుపు కోసం సహకరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో వైయస్సార్ పార్టీ పట్ల రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని, ఈ ప్రాంత మహిళలు నీటి ఎద్దడి ఎక్కువ ఉందని చెప్పారని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా కూడా వైయస్సార్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలు ఆకర్షితులై వైయస్సార్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, సింహం సింగిల్‌గా వస్తుందని ఎన్ని పార్టీలు ఏకమైన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం తధ్యమని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ జానకి రామయ్య మాట్లాడుతూ మాధవరం గ్రామపంచాయతీలో ప్రజలు ప్రతి ఒక్కరూ వైయస్సార్ పార్టీని ఆదరించాలని, ఇంటింటికి సంక్షేమ పథకాలు, చేయూత, చేనేత కార్మికులకు ఆసరా ఇలాంటి సంక్షేమ పథకాలు వైయస్సార్ పార్టీకే సాధ్యమని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన అన్నారు. నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శివయ్య,వైయస్సార్ పార్టీ యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి ,మైనారిటీ సోదరుడు నాయబ్ రసూల్, వైయస్సార్ పార్టీ మండల్ యూత్ సెక్రెటరీ శ్రీరామదాసు వెంకట్, వైయస్సార్ పార్టీ నేత నారాయణరెడ్డి తదితర వైఎస్ఆర్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద సమక్షంలో టీడీపిలో చేరిన బిసి నేత చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: పట్టణంలో ప్రముఖ బీసీ నేత చల్లా రాజగోపాల్ యాదవ్ వారి అనుచరులతో కలసి గురువారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో తెలుగుదేశంపార్టీ కండువా కప్పుకున్నారు. టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ బీసీ సంఘము, యాదవ కులస్తుల నుండి చల్లా రాజగోపాల్ యాదవ్ టీడీపీ చేరటం అభినందనీయమని టిడిపిలోకి చల్లా రావడం పార్టీకి మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో దాదాపు రెండు వేల మంది పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లె పంచాయితీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వి.యస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, ,



వైయస్ మహమ్మద్ గౌస్, మునీర్,పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, బిజెపి ప్రొద్దుటూరు కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు, జనసేన నాయకులు సుంకరమురళి, జిలాన్ బాషా, నాయకులు బొర్ర రామాంజనేయులు, వెల్లాల భాస్కర్, ఘంటశాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ :రవీంద్రనాథ్ రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ :పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీకని కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని చెన్నూరులో వైసీపీ మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు.ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొని యాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, మైనార్టీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన మేడా రఘునాథరెడ్డి



రాజంపేట, మేజర్‌న్యూస్:నూతనంగా ఎన్నికైనటువంటి రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో అట్టహసంగా జరిగింది. భారత ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దినకర్ అధ్యక్షతన గురువారం జరి గిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి రాజంపేటకు చెందిన మేడా రఘు నాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం భారత ఉపరాష్ట్రపతి ఆయనకు అభినందనలు తెలిపారు. మేడా రఘునాథరెడ్డి తో పాటు వై.వి సుబ్బారెడ్డి మరియు ఇతర ఎన్నికైన రాజ్యసభ ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

## ఫ్యాన్ కు ఓటేద్దాం - వైయస్సార్ పార్టీని గెలిపించుకుందాం
## మున్సిపల్ ఇంచార్జీ వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ పార్టీని గెలిపించు కొని మన జగనన్న ను మళ్ళీ సీఎం చేసుకుందాము అని మున్సిపల్ ఇంచార్జీ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సి పల్ కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీ, నగరి గుట్ట లోని ఎస్సీ,ఎస్టీ కాలనీ ల నందు ఇంటింటికి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఒక్కరినీ ఆప్యాయతగా పలక రించారు. ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల అనంతరం సమస్య లన్నింటినీ పరిస్కరిస్తాము అని హామీ ఇచ్చారు.చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ని అలాగే అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మెన్ గౌటూరు చిన్నప్ప, మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫిజ్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర రెడ్డి,జేసియస్ చంద్రమౌళి, కౌన్సిలర్లు సుజాత, లక్ష్మి భార్గవి, కాంతమ్మ,వైకాపా నాయకులు కొంగనపల్లి మురళి, సంపత్, ప్రదీప్ కుమార్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, మహిళ నాయకురాలు రాజీ తదితర నాయకులు, కార్యా కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్లు షర్మిల గురించి మాట్లాడం సరికాదు
## టీడీపీ అభ్యర్థి వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పెన్షన్ ల పంపిణీ 4 తేదీ వచ్చినా ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాలలో ఇంకా పూర్తిగా పంచలేదన్నారు. ఎన్నికల సమయం కావున అధికారులే పెన్షన్ పంచాలన్నారు. ఆఫీస్ వద్దకు పిలిచి పెన్షన్ పంపిణీ చేస్తున్నారు అన్నారు.ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్ ఇవ్వాలన్నారు. వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రాచమల్లు షర్మిల గురించి మాట్లాడారు, వారిది కుటుంబ సమస్య, ఆ సమస్యలతో నీకు ఏమి పని నీకు ఏమి సంబం ధము అన్నారు. అవినాష్ రెడ్డి చంపాడని దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు అన్నారు. అవినాష్ రెడ్డి నీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు వెనక వేసు కొని వస్తున్నాడు అన్నారు. షర్మిల తెలంగాణలో పుట్టినా నివాసం ఆంధ్ర ప్రదేశ్ ఎమ్మెల్యే రాచమల్లు అక్రమాలు త్వరలో కరపత్రాల రూపంలో బయటకు తెస్తున్నాంఅని అన్నారు. అవినీతి చరిత్ర నాకున్లేదు కాబట్టే ప్రజలు నన్ను కోరు కుంటున్నారు. ఈ సమావేశం లో గంటశాల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్ పి టి సి తోట మహేశ్వర్ రెడ్డి, బద్వేల్ శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే జగనన్న ద్వేయం
## ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు, మేజర్‌న్యూస్ : సంక్షేమ సారధి జగనన్నను గెలిపించాలని ఎమ్మెల్యే సుధా కోరారు. బేస్తవారం బద్వేలు మున్సిపాలిటీ 11వ వార్డు మార్తమ్మ నగర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చలనే లక్ష్యం పెట్టుకున్నారని అందులో భాగంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు,ఫలాలు అందించారని పేర్కొన్నారు 2019 ఎన్ని కలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని హామీలన్నీ అమలు చేసిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం మన్నారు. ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన నవ రత్నాల పథకాలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆమె కొని యాడారు తిరిగి ప్రజా సంక్షేమ పథకాలు బద్వేలు అభివృద్ధి కొనసాగా లంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అందుకోసం ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలకు అతీతంగా అర్హతయే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు పట్టణ వైయస్ ఆర్సీపీ అధ్యక్షుడు గుర్రంపాటి సుందర్ రామిరెడ్డి, మున్సి పాలిటీ వైయస్సార్సీపీ కన్వీనర్ ఈ.వై.యద్దారెడ్డి 11వ వార్డు కౌన్సిలర్ శ్రీదేవి పార్టీ నాయకులు సుబ్బరాజు, వెంకటసుబ్బయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజం గెలవాలిలో.. నారా భువనేశ్వరి

మొదటిపేజీ తరువాయి

నారా భువనేశ్వరి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్ర బాబు నాయుడుని గత సంవత్సరం ఈ వైసిపి ప్రభుత్వం దుష్టపన్నాగంతో అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేసినప్పుడు, వైఎస్.జగన్ రెడ్డి నిరంకు శత్వా నికి నిరసనగా అంధ్రప్రదేశ్ ప్రజల మద్ధతు కూడగట్టడానికి నిజం గెలవాలి అంటూ నడుం బిగించిన స్ఫూర్తితో ఇక్కడ ప్రొద్దుటూరు నియోజక వర్గంలో కూడా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో 52 రోజులపాటు బాబు తోనే మేము అంటూ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ఆయన విడుదల కోసం పలు ప్రార్థనా మంది రాల్లో పూజలు నిర్వహించి, ఆయన చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సాక్షిగా వాటి గురించి ప్రజలకు తెలియజేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురై చేపట్టిన కార్య క్రమాలన్నీ పొందుపరిచిన బాబుతో నేను పుస్తకాన్ని నిజం గెలవాలి కార్య క్రమంలో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి విచ్చేసిన నారా భువ నేశ్వరి చేతుల మీదుగా ఆవిష్కరింపజేసిన ఈ కార్యక్రమంలో నంద మూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, నియోజక వర్గ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్య దర్శి సుంకర వేణుగోపాల్, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్య నిర్వాహక కార్యదర్శి కూనపురి రాము నాయుడు, కడప పార్లమెంటరీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సుబ్బరాజు, కడప పార్లమెంటరీ తెలుగు దేశం పార్టీ ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహా, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, తెలుగుయువత నాయకులు జి.విమల్, సిజె.సమర, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు, ఎస్.సురేష్ కుమార్, డా. మచ్చా నాగభూషణం(అఖండ), జి.ఎస్.చాంద్ బాష, యువి. సురేష్, ఆర్.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మెరుగైన సదుపాయాలు కల్పించాలి
### - అధికారులకు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశం



మదనపల్లె/రామసముద్రం,మేజర్‌న్యూస్: పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఈవీఎం స్ట్రాంగ్ రూములు పరిశీలన మరియు పప్పిరెడ్డిపల్లె పురపాలక ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలు మరియు రామసముద్రం మండలం లోని జిల్లా పరిషత్ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిశిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణరావులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ర్యాంపు, మెడికల్ కిట్టు త్రాగునీరు,నీటి వసతితో మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండా లన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని మ్యాపింగ్ చేసి ఆ పోలింగ్ కేంద్రం నెంబరు పెయింటింగ్ చేయించాలన్నారు.విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనేలా పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు,వీల్ చైర్స్ తో పాటుగా బియల్ఓ, విఆర్ఏను వారికి సహాయకులుగా అందుబాటులో ఉంచాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి సమీపాన ఉన్న పోలింగ్ కేంద్రం లొకేషన్, మరియు బి.యల్ ఓ, లేదా వి ఆర్ ఏ ఫోన్ నెంబర్ వారికి తెలిసేటట్లు అవగాహన కల్పించాలన్నారు.పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్, మరియు వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేయడం జరుగు తుందని వెబ్ క్యాసిటింగ్ ఏర్పాటు చేసే వ్యక్తి పూర్తి వివరాలను మరియు వీడియో కవరేజ్ చేసే వ్యక్తి పేరు ఫోన్ నెంబర్ తదితర వివరాలు సంబంధిత నియోజకవర్గాల రిటన్నింగ్ అధికారులకు ఇవ్వాలన్నారు.ఈ ఎన్నికలను ప్రతి ఒక్కరూ చాలెంజిగా తీసుకొని ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ జగన్ వస్తె వ్యవసాయ మీటర్లతో బాదుడు
### 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పంపిణీ
### పెన్షన్ డబ్బులు సర్దుబాటు చేయలేక తెదేపా పై నెపం



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్:రాష్ట్రం లో మళ్ళీ జగన్ సీఎం అయితే వ్యవసాయ బోర్లకు మీటర్లు బిగించి కరెంట్ బిల్లులతో బాదుడు ఖాయం అని,తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే 90 శాతం సబ్సిడీ పై డ్రిప్ పరికరాలు అందిస్తాము అని పెన్షన్ డబ్బులు సర్దుబాటు చేయలేక వారి తప్పును తెదేపా పైన నెడుతున్నారు అని అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవి అన్నారు.పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంలోని పార్న పల్లె కొనమల్లేశ్వరస్వామి స్వామి దేవాలయంలో పూజలు చేసి ఎగువపల్లె గ్రామంలో టీడీపీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) కూటమి భాజపా జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బిటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం అంత వ్యవసాయ ఆధారిత ప్రాంతం ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పులివెందుల నియోజక వర్గంలో వ్యవసాయ రంగం అధోగతి పాలుఅయ్యిందని ఈ ప్రాంత రైతులకు డ్రిప్ పరికరాలు, సబ్సిడీ పరికరాలు ఏవి కూడా ఇవ్వలేదు అని టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 90%తో డ్రిప్ పరికరాలు, వ్యవసాయ సబ్సిడీలు, తోటలకు కంచె వేసుకు నేందుకు సబ్సిడీ కూడా ఇస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.పెన్షనర్లకు డబ్బులు సర్దుబాటు చేయలేక అనేపాన్ని తెలుగుదేశం పార్టీ పై నెట్టుతోందని అన్నారు. రైతుల కష్టాలు తీరాలి అంటె తెలుగుదేశం పార్టీ అధికారంలోకిరావాలన్నారు. మళ్ళీ జగన్ అధికారంలోకి వస్తే రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతాడని అప్పుడు 30 వేలు కరెంటు బిల్లు వచ్చిన కట్టాల్సిన దుస్థితి వస్తుందని కావున ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు కు ఓటు వేసి పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి),కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి లకు ఓట్లు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల కన్వనర్ విశ్వనాథ రెడ్డి, అమర్,భాజపా నాయకులు సుష్మా, భాను ప్రకాష్,వివిధ తెదేపా నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి మారుపేరు సి.కె. సంపత్ కుమార్

**ఆచార్య టి. రామప్రసాదరెడ్డి**



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: సి.పి.బ్రౌన్ సాహితీ యజ్ఞం నిర్వహించిన ప్రదేశంలో బ్రౌన్ జ్ఞాపకార్థం భాషా పరిశోధన కేంద్రం ఉద్భవించడానికి ప్రధాన కారకుల్కెన సి.కె.సంపత్ కుమార్ దాతృత్వానికి మారుపేరని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. వైవీయు ఆధ్వర్యం లోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం సి.పి.బ్రౌన్ కేంద్రం స్థలదాత, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ సి.కె.సంపత్ కుమార్ 22వ వర్ధంతిని నిర్వహించారు ఇందులో సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి ఆ కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా సి.కె. సంపత్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1976లో జిల్లా రచయితల సంఘం సభలకు వచ్చిన ప్రముఖ కవి ఆరుద్ర, ఆచార్య జి.ఎన్.రెడ్డి, బంగోరె అప్పటికలెక్టర్ డాపి.ఎల్.సంజీవరెడ్డిని కలిసి సి.పి.బ్రౌన్ సాహిత్య యజ్ఞం జరిపిన స్థలంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయాన్ని నిర్మించమని కోరారన్నారు. కలెక్టర్ అందుకు పూనుకొని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా మల్లెమాల వేణుగోపాల రెడ్డిని, కార్యదర్శి డా జానమద్ది హనుమచ్ఛాస్త్రిని వెంటబెట్టుకొని వెళ్ళి స్థల యజమాని సి.ఆర్ కృష్ణస్వామిని కలిసి, శిథిలాలుగా ఉన్న బ్రౌన్ బంగళా 20 సెంట్ల స్థలాన్ని సి.పి.బ్రౌన్ జ్ఞాపకచిహ్నంగా నిర్మించే గ్రంథాలయానికి విరాళంగా ఇవ్వమని కోరారని, సి.ఆర్.కృష్ణస్వామి పెద్దమనసుతో అంగీకరించడం అభినందనీయమన్నారు. కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ ఆ రోజున సి.ఆర్.కృష్ణస్వామి, ఆయన కుమారుడు సి.కె.సంపత్ కుమార్ స్థలం ఇవ్వడం వల్లనే ఈ రోజున అనేక సభలు, సమావేశాలు, పుస్తక ప్రచురణ తదితర సాహిత్య వ్యాసంగాలతో తమ పరిశోధన కేంద్రం వర్ధిల్లుతోందన్నారు.ఈ కార్యక్రమంలో పరిశోధన కేంద్రం జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, జి.రంగ, యు.రాజేష్ కుమార్, కె.విజయ కుమారి, పి.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 41 వ వార్షికోత్సవం




రైల్వే కోడూరు మేజర్‌న్యూస్. రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 41వ కళాశాల వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజ నాయుడు అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరంలో కళాశాల విద్యార్దులు ఎంతో కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించడం జరిగింది.వీరిని మెరుగైన విద్యార్దులుగా తయారు చేయుటలో మా అధ్యాపక బృందం కలసి కృషి చేయడం జరిగింది. భవిష్యత్తు లో అన్ని విషయాలలో ముందుండాలని ఉన్నత విద్యను అభ్యసించి మీ తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాల ప్రగతి నివేదికను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యస్ సుకుమార్ రెడ్డి విద్య ప్రాధాన్యతను వివరించారు కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ వైభవం తీసుకురావడంలో విద్యార్థుల పాత్ర ఎంతైనా వుందని నిరంతర విద్యార్థిగా రాణించాలని నిన్ను గూర్చి ఇతరులు మంచిగా చెప్పుకునే విధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ప్రిన్సిపాల్, ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినీ విద్యార్దులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్, పాటలలో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్ ఐక్యు ఏ.సి.కో ఆర్డినేటర్ జీ.దయానందం అధ్యాపకులు డాక్టర్ యస్. సుబ్రమణ్య రాజు డాక్టర్ ఈ.ప్రేమలత, డాక్టర్ జి. శివయ్య దాసరి మోషే, విశ్వనాథ్, వేంకట రమణ, జి.యస్.రెడ్డి అధ్యాప కేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశాలకు వేతనాలు ఇవ్వాలి

**ఉగాది, రంజాన్ పండుగల నాడు కూడా పస్తులేనా!**
**జిల్లా అధ్యక్షులు మాధరాజు గంగాధర్.**

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన మార్చి నెల వేతనం తక్షణం ఇవ్వాలని ఏఐటియుసి అన్నమయ్యజిల్లా కార్యదర్శి, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక రైల్వే కోడూరు. ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10 వేలు రూపాయలు జీతం వస్తోంది, రికార్డులు 3500 రూపాయలు పెట్టి కొనండని ఆశాలను నోడల్ ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు బెదిరిస్తున్నారు. అప్పు తెచ్చి ఆశాలు రికార్డులు కొనుగోలు చేయాలనాఅని వారు అధికారులను ప్రశ్నించారు. ఈ నెల 9వ తేదీ ఉగాది, 11వ తేదీ రంజాన్ పండుగలు ఉన్నా ఇంతవరకు ఆశాలకు వేతనం ఇవ్వకపోవడం ఆశాలపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆశాలను బలవంత పెట్టి, భయపెట్టి సంబంధము లేని పనులు చేయించుకునే అధికారులు వేతనాలు ఇవ్వాలన్న ఆలోచన లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టఅన్నారు. తక్షణం వేతనాలు చెల్లించకపోతే ఆందోళన చేపడుతామనివారు ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు..

# నగరంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి



కడప సిటి, మేజర్‌న్యూస్: మండుతున్న ఎండలకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు నగరంలోని కూడళ్ల నందు సంబంధిత అధికారులు చలివేంద్రాల కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేసి ప్రజలను వడదెబ్బ, వడగాల్పుల నుండి రక్షించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు. గురువారం ఆర్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కడప నగరం అగ్ని గుండంలా మండుతుందని, నగరంలో ఎక్కడ నిలిచేందుకు నీడ లేదని రోడ్డు కిరువైపులా చెట్లను పెంచి చల్లని వాతావరణాన్ని కల్పించాల్సిన పాలక అధికారులు దానిపైన దృష్టి పెట్టలేదని వాపోయారు. సుందరీ కరణ పేరుతో, జగన్ పర్యటనలతో ఉన్న చెట్లను కూడా నరికి వేశారని ఆయన ఆరోపించారు. అధిక వేడి వల్ల వృద్ధులతో పాటు యువకులు కూడా అనారోగ్య బారిన పడాల్సి వస్తుందని పేర్కొన్నారు ప్రజలెవరూ అనవసర పనులపై బయటికి రావద్దని, అనివార్య పరిస్థితులలో రావాల్సి వస్తే గొడుగు, లేదా టోపీ రుమాలు నీళ్ల సీసా మొదలైనవి వెంట తెచ్చుకోవాలని హితవు పలికారు. ఇంటిలో ఉన్నవారు కూడా నీరు, మజ్జిగ, నిమ్మరసం తరచూ తాగుతూ ఉండా లని ఆయన సూచించారు. రానున్న వర్షాకాలంలో యుద్ధ ప్రతిపాదికన రోడ్లకు ఇరువైపులా, మధ్యలోని డివైడర్ నందు భారీ చెట్లను పెంచాలని పకృతిని పర్యావరణాన్ని పెంచి పోషించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఒంటిమిట్టలో గంగమ్మ జాతర





ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ఒంటిమిట్ట నడివీధిలో నిలిచి ఉన్న గంగమ్మ తల్లికి గురువారం గ్రామస్తులు వైభవపేతంగా భక్తిశ్రద్ధలతో జాతర నిర్వహించారు. ముందుగా నిర్వాహకులు గ్రామస్తులు ఒంటిమిట్ట పురవీధుల్లో ఆకర్షవంతమైన విద్యుత్ దీపాలంకరణలు, అమ్మవారి ముఖచిత్ర అలంకరణలు ఏర్పాటు చేయడం జరిగింది. వేపాకులతో, ఈత మట్టలతో, అరటి పిలకలతో, మామిడి తోరణాలతో, పుష్పాలతో, చలువ పందిళ్లతో తాత్కాలికంగా ఆలయాన్ని ఏర్పాటు చేశారు. సాంప్రదాయపద్ధంగా కోదండ రామాలయం ఆస్థాన పురోహితులు, మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ వేకువజాముననే జాతరకు ఏర్పాటు చేసిన ఆలయంలో స్వస్తి పుణ్యావాచనము నిర్వహించడం జరిగింది. అనంతరం కంసల ఆచారి గంగమ్మ తల్లిని బంకమట్టితో చేసిన అనంతరం అమ్మవారిని నూతన వస్త్రాలతో, ఆభరణాలతో పుష్పాలతో అలంకరించి మేళతాళాలతో జంతుబలులు నిర్వహిస్తూ గ్రామస్తులు గంగమ్మ తల్లిని ఉత్సవంగా తీసుకొని వచ్చి ఆలయంలో నిలుపుదల చేయడం జరిగింది. ఒంటిమిట్ట గ్రామస్తులే కాకుండా మండలానికి చెందిన ప్రజలు అమ్మవారిని దర్శించుకుని జంతు బలులు టెంకాయ, కర్పూరం, పొంగళ్ళు బోనాలతో తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తమరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ రావు సూచనల మేరకు పోలీసు సిబ్బంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విద్యార్థులకు అతిథి భోజనం



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం దలవాయి పల్లి పాఠశాల నందు పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్వీ రమణ 12వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల,అంగన్వాడీ పాఠశాలలోని లోని 80 మంది విద్యార్థిలకి అతిథి భోజనం ఏర్పాటు చేశారు.ప్రతి సంవత్సరం ఇలా పిల్లలతో కలసి వేడుకలు జరుపుకోవడం తమకెంతో ఆనందాన్ని ఇస్తుందని రమణ తెలిపారు.పిల్లలు ఎంతో సంతోషంను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్, తిరుమల రావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ తమ పుట్టిన రోజు సందర్భంగా పిల్లలకు స్వీట్స్ పంచారు..

# ఇంధన పొదుపుతో భావితరాలకు వెలుగునిద్దాం




రాజంపేట, మేజర్‌న్యూస్: ఇంధనాన్ని పొదుపుగా వాడుదామని పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.భారతి పిలుపు నిచ్చారు. రాజంపేట మండలం కొత్తబోయిన పల్లె లో ఎనర్జీ క్లబ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ విద్యుత్ ను పాఠశాలలో ఇండ్లలో, గ్రామాలల్లో ఎలా పొదుపుచేయాలో వివరించడం జరిగింది.ఎన్.జి.సి ఉపాధ్యాయులు డి. శ్రీలత, శేషగిరి, రమణ నాయుడు తదితరులు అధ్వర్యంలో వహించారు. విద్యార్థులు సమీర, రేహితా, అన్నమయ్య, విద్యుత్ పొదుపులో తమ బాధ్యతలు నెర వేర్చుతామని హామీ ఇవ్వడం జరిగినది.

# ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృథా కాకూడదు

**వేసవిలో విద్యుత్ ఆధికారులతో ఎస్.ఈ సమావేశం**



సంబేపల్లి మేజర్ న్యూస్: ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధా కాకూడదని ఉమ్మడి కడప జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమణ అన్నారు. గురువారం సంబేపల్లి మండల పరిధిలోని నారాయణరెడ్డి పల్లె సంబేపల్లి సబ్ స్టేషన్‌లలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసి పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించారు. విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సమస్యలపై సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించి ప్రజలలో సంతృప్తికర స్థాయిని పెంచాలన్నారు. అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలన్నారు. అలాగే విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండేటట్లు చూడాలన్నారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టి ప్రతి యూనిట్ విద్యుత్ వినియోగము మీటర్ ద్వారా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాలిపోయిన స్తంభాలను లూజు లైన్లను తక్కువ ఎత్తులో ఉన్న లైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలన్నారు. నీటి పథకాల పనులకు, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పూర్తి చేయాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించాలని పేర్కొ న్నారు. లో వోల్టేజ్ సమస్యలను అధికమించుటకు అవసరమైన కొత్త ట్రాన్స్‌ఫార్మలను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ బకాయిలు వసుళ్లలో రాజీ పడవద్దని సిబ్బందిని ఆదేశించారు. నివాసాలు ఉండని ఉద్యో గులకు సంస్థ చెల్లిస్తున్న ఇంటి అద్దె భత్యం నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంబేపల్లి చిన్నమండెం ఏఈలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంటి వద్దకే ఫించన్ పంపిణీ

## వాలంటీర్ల కంటే మెరుగైన సేవలు అందిస్తున్న సిబ్బంది



వేంపల్లె మేజర్‌న్యూస్: వృద్ధులు, వికలాంగులకు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి ఫించన్ పంపిణీ చేశారు. గురువారం స్థానిక 6వ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గౌతమ్ రెడ్డి సచివాలయాలకు రాలేని వికలాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి ఫించన్ డబ్బులు అందజేశారు. మూడు రోజుల్లో మిగిలిన లబ్ధిదారులకు ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు గౌతమ్ రెడ్డి తెలిపారు. సచివాలయ సిబ్బంది సేవల పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

# వడదెబ్బ నివారణ పై అవగాహన

## సూపర్‌వైజర్ సుధాకర్



వాల్మీకిపురం, మేజర్‌న్యూస్: వాల్మీకిపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతపర్తి ఎంపీపీ స్కూల్ నందు వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించడం జరిగినది. ఎంపీపీ స్కూల్ చింతపర్తి నందు వడదెబ్బ మరియు ఎండదెబ్బ గురించి తెలుపుతూ ఎక్కువ ఉష్ణోగ్రతల తాకిడికి గురైన కారణంగా శరీరంలో వేడిని నియంత్రించే విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎండకు బయట బయట తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ముందు ఫిమేల్ సూపర్వైజర్ భాను బి. ఏఎన్ఎం హృదయేశ్వరి, ఆశ రమణమ్మ, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు మదనపల్లెలో బిజెపి ముఖ్యనాయకుల పర్యటన

## ఎన్నికల సన్నద్ధతకు వ్యూహాలపై సమీక్ష
## భాజపా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చంద్రమౌళి వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : శుక్రవారం మదనపల్లెకి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ సింగ్ రానున్నారని బిజెపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, రాజంపేట పార్లమెంట్ ఇన్‌చార్జ్ చంద్రమౌళి తెలిపారు. గురువారం స్థానిక సొసైటీ కాలనీ నందుగల బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల సమరోత్సహం కొనసాగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి మిత్రపక్షాలతో కలిసి కూటమిలో భాగంగా ఆరు పార్లమెంటు నియోజకవర్గాల్లో పది శాసనసభ స్థానాలకు ఎన్నికలలో పోటీ చేస్తోందని ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల ఇన్‌చార్జ్, సహ ఇన్‌చార్జ్, రాజంపేట పార్లమెంట్ స్థానంలో ధీటుగా ఎన్నికలను ఎదుర్కోటానికి చేపటాల్సిన వ్యూహాలపై సమీక్ష నిర్వహించనున్నారని పేర్కొన్నారు. అలాగే కూటమిలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థులతోను సమావేశం కానున్నారని చెప్పారు. అదేవిదంగా కార్యకర్తలతో కలసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించి దిశానిర్దేశం చేస్తారని స్పష్టం చేశారు. అలాగే 6వ తేది పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయంలో జెండాను ఎదురు వేయడం కార్యాలయాన్ని సందర్శిస్తారని అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ జరుగుతుందన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులోని రామతులసి కళ్యాణ మండపంలో విస్తృతస్థాయి సమావేశం మరియు మిత్రపక్షల అభ్యర్థులు తో కలుస్తారని తెలిపారు. ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మధుకర్ జి, రాష్ట్ర పతాధికారులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లె ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి, కన్వీనర్ భగవాన్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్, సీనియర్ నాయకులు బండి ఆనంద్, జర్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# షాజహాన్ బాషాకి అపూర్వ స్వాగతం పలికిన రేగడి ప్రసాద్ కుమార్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నాడు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలువురు నాయకులు, ప్రముఖులను కలిసి వారి మద్దతు కూడగట్టుకున్నాడు. ఇందులో భాగంగా గురువారం బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగడి ప్రసాద్ కుమార్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి షాజహాన్ బాషా వెళ్లారు. ముందుగా రేగడి ప్రసాద్ కుమార్, టిడిపి సీనియర్ నాయకురాలు, మాజీ మహిళ అధ్యక్షురాలు ఆర్. కాంతమ్మ వారి కుటుంబ సభ్యులు, బలిజ సంఘం సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థత కలిగిన నాయకుడు అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఆయన మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి కష్టాలను తీర్చిన వ్యక్తిగా గుర్తింపు పొందాడన్నారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పరంగా ముందుకు సాగాలంటే షాజహాన్ బాషాని గెలిపించుకోవాలన్నారు. బలిజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఆయన గెలుపుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం షాజహాన్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల కష్టాలు తెలుసునని, ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత అందరి కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చారు. మన జీవితాలు బాగుపడాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మునిగోపాల్ కృష్ణ, జ్యూడిషియల్ రిటైడ్ సభ్యురాలు ధనలక్ష్మి, సుంకర రామచంద్ర, పసుపులేటి వరప్రసాద్, ఆంజనేయులు, స్వరూపా, శ్యామల, గుల్నాజ్, రవళి, వేమ నారాయణ, జయరామ్, నాగరాణి, వాణి, ఉమారాణి, చంద్రశేఖర్, మల్లికార్జున, జి. శ్రీధర్ బాబు, ఎం. దివ్య ప్రసాద్ రాయల్, బి. లక్ష్మి నారాయణ, ఓబులేసు, కొండయ్య, అశోక, సుజాత, లలిత, రజిని తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూలూరు గ్రామ సమీపంలో కుందూనది వద్ద డి. పెద్ద ఓబులేసు(35) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు గురువారం ట్రాక్టర్ కింద పడి మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ఐ పి. తులసి నాగప్రసాద్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం నగళ్లపాడు గ్రామానికి చెందిన పెద్ద ఓబులేసు పొలానికి మట్టిని తోలుకునేందుకు ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. అయితే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడడంతో తీవ్ర గాయాలైన పెద్ద ఓబులేసును ప్రొద్దుటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. అక్కడే చికిత్స పొందుతూ పెద్ద ఓబులేసు మృతి చెందాడు అన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు

# కంటి వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గం లోనే మొట్ట మొదటి సారిగా ఆధునిక సాంకేతిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ నేత్ర వైద్యులు, మెడివిజన్ కంటి వైద్యశాల చైర్మన్ డాక్టర్ కె.రవి కుమార్ రెడ్డి ప్రజలకు తెలిపారు. బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో డాక్టర్ బి. తేజస్విని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తేజ కంటి ఆసుపత్రిని డాక్టర్ కె. రవికుమార్ రెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కె. విజయమ్మ బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కె. రితేష్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కె. రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ అరవింద కంటి వైద్యశాల, మధురై నందు విశేష అనుభవాన్ని గడించిన డాక్టర్ బి. తేజస్వి బద్వేలు పట్టణంలో నూతన సాంకేతిక పరికరాలతో కూడిన కంటి వైద్యశాలను ప్రారంభించడం సంతోషదాయకమని తెలిపారు. డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ ఈ వైద్యశాల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని, దూర ప్రాంతాలకు వెళ్లకుండా కంటి వైద్య సేవలను బద్వేలు పట్టణంలోనే పొందవచ్చని, పట్టణవాసులు, పరిసర గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రామలక్ష్మిరెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి, బి. రఘునందన్ రెడ్డి, బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, బద్వేలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# డేటా సైన్స్ కోర్సుతో పుష్కలమైన ఉద్యోగావకాశాలు



కురబలకోట, మేజర్‌న్యూస్: మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు గురువారం జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విక్రమ్ వాసుదేవ్ పూజారి, బ్రాన్ గ్రూప్, ఎర్లీ కెరీర్స్ – యూనివర్సిటీ రిక్రూట్మెంట్ లీడ్, బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటాకు సంబంధించిన రంగాలకు ఈ మధ్య డిమాండ్ పెరుగుతోందని, లాజిస్టిక్స్, బిజినెస్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటా ఆర్కిటెక్చర్, డేటా సైన్స్ వంటి రంగాల్లో ఉద్యోగాలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. డేటా సైన్స్ ఉద్యోగాలకు గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ విపరీతంగా పెరుగుతోందన్నారు. ఫ్రెషర్స్ డేటా సైన్స్ రంగంలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని, విద్యార్థులు ముందు నుంచే ఇందులో ఉన్న నూతన అంశాలను తెలుసుకొని ఉండాలన్నారు. విద్యార్థులు గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడే మీ ఆసక్తిగల సంబంధించిన కోర్సులు నేర్చుకోవడం మంచిదని, షార్ట్ టర్మ్, డేటా సైన్స్ ట్రైనింగ్ వంటివన్నీ కూడా నేర్చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, డీన్ కంప్యూటర్ సైన్స్ గౌతమ్ చక్రబర్తి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ తోనే ఉజ్వల భవిష్యత్

గాలివీడు, మేజర్‌న్యూస్ : క్రమశిక్షణ తోనే విధ్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని గాలి వీడు ఎస్ ఐ వెంకట ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో యుకేజి నుండి ఒకటవ తరగతికి వేళ్ళు విధ్యార్థులకు, 5వ తరగతినుంచి 6 వతరగతికి ప్రమోట్ అయ్యే విద్యార్థులకు కాన్విగేషన్ సర్టిఫికేట్‌ల ప్రదానోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతు నేటి బాలలే రేపటి పౌరులు అని, చిన్నప్పటి నుంచి విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లిక్షన్, కో ఆర్డినేటర్ రేవతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేఖం కాదు

## అప్పుడు కోడి కత్తి, బాబాయి హత్య
## ఇప్పుడు వృద్ధుల పింఛన్లతో డ్రామా ఆడుతున్న జగన్ మోహన్ రెడ్డి
## తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం, మేజర్‌న్యూస్: వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకం కాదని వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం సముచిత న్యాయం చేస్తుందిన్నారు. వాలం టీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైఎస్సార్సీపీ రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారు. గ్రామంలో సగటున ఒక ఉద్యోగికి 45 మంది పింఛన్ హోల్డర్లు ఉన్నారు. రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికీ వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందని పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారు. ఎన్టీ రామారావు రూ.35తో ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించారు. 2014లో చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత రూ.200 పింఛన్ ను రూ.2వేలకు పెంచారన్నారు. ఏడాదికి రూ.250 పెంపుతో జగన్ రెడ్డి ఐదేళ్లలో కేవలం రూ. వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారు. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4వేలు పింఛన్ ఇస్తామని పింఛన్ల పంపిణీ విషయంలో జగన్ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తోందన్నారు. 2000 పింఛన్ ఇస్తూ అన్నా క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీనేనని గుర్తుచేశారు. జగన్ రెడ్డి జీవితమంతా బూటకపు రాజకీయాలు, డెడ్ బాడీ పాలిటిక్స్, బూటకపు ప్రచారాలే చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటింటికీ తిరిగి రూ.4 వేల పింఛన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ



రోజుకి నాలుగో రోజులు అయ్యింది. ప్రభుత్వం దగ్గర నిధులు లేవు. పింఛన్లు ఇవ్వడం లేదు, ఉద్యోగులకు జీతాలు లేవు. వివేకా హత్య, కోడి కత్తి డ్రామాలు ఆడి సానుభూతితో అధికారంలోకి జగన్ రెడ్డి వచ్చారు. ఇప్పుడు వృద్ధులను చంపి టీడీపీని బ్లేమ్ చేసి మరో మారు అధికారంలోకి రావాలని చూస్తున్నాడని ప్రజలు ఇదంతా గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలను దూషించేందుకే వైఎస్సార్సీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసింది. ఏపీలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వం 72 శాతం పూర్తి చేసింది. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మూడు పంటలకు నీరు అందించి ఉండేదని ఆయన అన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో అమూల్యమైంది

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పిలుపు




మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్యామాన్ని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అన్నారు. ఒక ఓటు మంచి సమాజాన్ని సృష్టిస్తుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకొనే శక్తి ఓటు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు అందరినీ ఉత్సాహపరిచే విధంగా విద్యార్థులు ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పెద్దఎత్తున సిబ్బందిని వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు నూతన సాంకేతికతను ఉపయోగించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్లు,సి-విజిల్ యాప్ అందుబాటులోకి తీసుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎటువంటి ఫిర్యాదులు ఉన్న వెంటనే తెలియజేయవచ్చునన్నారు. ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వాఖ్యలు చేయడం,కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదన్నారు. అన్నమయ్య జిల్లాలోని పోలీస్ రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల,తాసిల్దార్లు,ఎంపీడీవోలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరొకసారి ఆలోచించాలి

## మాజీ ఎమ్మెల్యే పి.ఎం. కమలమ్మ

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పి.ఎం. కమలమ్మ పోరుమామిళ్లలోని తనస్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో అభ్యర్థులను కేటాయించడం జరిగిందని అందులో కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం అభ్యర్థి విషయంలో తమ పేరు లేకపోవడం చాలా బాధ కలిగించిన విషయం అని ఆమె అన్నారు. అలాగే శుక్రవారం బద్వేల్ నియోజకవర్గంలో వైయస్ షర్మిల బస్సు యాత్ర పర్యటన విషయం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అయిన నాకు తెలియకపోవడం మనోవేదనకు గురయ్యానని ఆమె తెలిపారు. 2009 సం॥లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాజకీయ రంగప్రవేశం చేసిన నేను బద్వేల్ శాసన సభ్యురాలుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. శాసనసభ్యులుగా ఉన్న సమయంలో అధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అనంతరం 2014, 2019 లలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడం జరిగిందన్నారు. దళిత మాదిగ మహిళ అయిన నన్ను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా సోనియాగాంధీ తమకు అప్పగించిన బాధ్యతను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీలో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందన్నారు. మేము అధికారంలో ఉన్న సమయంలో ఎక్కడ కూడా ఒక సెంటు స్థలం సంపాదించుకోలేదని, అలాగే పార్టీకి చెడ్డపేరు తీసుకురాలేదని గుర్తు చేశారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అధిష్టానం టికెట్ కేటాయించడం



అనేది తమకు, నాయకులకు, కార్యకర్తలకు మింగుడు పడని విషయం అన్నారు. పార్టీలో కొందరు తమపై అదే పనిగట్టుకొని విష ప్రచారం చేయడం సబబు కాదన్నారు. తమకు ఆరోగ్యం సహకరించడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు .కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి ఒక్క కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు. మా తుది శ్వాస వరకు మా కుటుంబం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతామే తప్ప జంప్ జిలానిల్లాగా పూటకో పార్టీ మారడం మాకు చేతకాదన్నారు .కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బద్వేల్ అసెంబ్లీ టికెట్ విషయంలో మరల ఆలోచించి తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నారన్నారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైయస్ షర్మిల గెలుపు కొరకు తమ శాసకుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కాశినాయన, కలసపాడు, బి. కోడూరు మండలాల అధ్యక్షులు కమల ప్రభాస్, గంగా నాయకులు పాల్గొన్నారు.

# మెప్మా ఆఫీసు ముందు మహిళ ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్ :మదనపల్లి మెప్మా ఉద్యోగులు వేధింపులకు గురి చేయడంతో ఓ మహిళ మెప్మా ఆఫీస్ ముందే ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గురువారం జరిగిన ఘటనపై పోలీసులు బాధితుని కుటుంబీకుల కథనం. మదనపల్లి పట్టణం బాబు కాలనీలో ఉంటున్న రమేష్ భార్య ధనలక్ష్మి (30) స్థానికంగా ఉన్న పొదుపు సంఘములో సుమారు ఏడు లక్షలు రుణం తీసుకుంది. అరుణం తిరిగి సకాలంలో చెల్లించ లేకపోవడంతో, గ్రూపు సభ్యులు ఆమెను బలవంతంగా మెప్మా ఆఫీసు వద్దకు తీసుకెళ్లారు. మెప్మా సిబ్బంది ఆమెను మందలించి బాధించడంతో మనస్థాపం చెంది వెంట తెచ్చుకున్న డయాబెటిస్ మాత్రలు 60 మింగి ఆత్మహత్యాయ త్నానికి పాల్పడింది. గమనించిన సిబ్బంది ఆమెని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించగా, అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించ దంతో ప్రాణాపాయం తప్పి చికిత్స పొందుతోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# పిసిసి చీఫ్ షర్మిల జిల్లా పర్యటన

## ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, కడప ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటన చేయనున్నట్లు ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఈనెల 5న బద్వేలు, 6న కడప, 7న మైదుకూరు, 8న కమలాపురం, 10న పులివెందుల, 11న జమ్మలమడుగు, 12న ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో పర్యటిస్తారని తెలిపారు. వైఎస్ షర్మిలారెడ్డితో పాటు ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జీ.శ్రీరాములు, ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు, సీనియర్ నాయకులు, సిపిఐ, సిపిఎం, ఆప్ నేతలు పాల్గొంటారని చెప్పారు. ఈ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే రానున్న ఎన్నికల్లో బిజెపి, వైకాపా ప్రభుత్వాలను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవశ్యకత ఉందన్నారు.



# అట్టహాసంగా నాయుడు హోటల్ ప్రారంభం

### యువత విభిన్నరంగాలలో రాణించాలి
### ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్ : యువత విభిన్న రంగాలను ఎంచుకొని, అందులో అద్భుత ప్రగతి సాధించాలని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా కితాబునిచ్చారు. గురువారం అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణం, కదిరి రోడ్డు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ఎదురుగా మనోహర్ నాయుడు కుటుంబ సభ్యులచే నూతనంగా నిర్మించిన నాయుడు హోటల్ ప్రారంభోత్సవానికి షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,యువత వ్యాపార రంగంలో ఆసక్తి చూపడం శుభపరిణామమన్నారు.మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్మితమైన నాయుడు హోటల్ చాలా బాగుందని ప్రశంసించారు.రుచికి,శుచికి అధిక ప్రాధాన్యతనిచ్చి కష్టమర్ల ఆదరాభిమానాలు చూరగొనాలని, హోటల్ దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం మనోహర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లి పట్టణ ప్రజలు, భోజన ప్రియుల అభిరుచులకు అనుగుణంగా తమ హెూటల్ రుచికరమైన వంటకాలతో సిద్ధమవుతుందన్నారు. శాఖాహారం, మాంసాహారాలలో విభిన్న రుచులు అందజేయడం, రుచికి,శుచికి అధిక ప్రాధాన్యతనివ్వడం తమ ప్రత్యేకత అన్నారు. తమ ఆహ్వానం మేరకు హెూటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన షాజహాన్ బాషా, టిడిపి నాయకులు ఇతర ప్రముఖులు, కష్టమర్లకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మనోహన్ నాయుడు కుటుంబ సభ్యులు, మిత్రబృందం పాల్గొన్నారు.

# పింఛను లబ్ధిదారురాలు రాజమ్మ మృతి బాధాకరం

### - టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం రాచవేటివారిపల్లి గ్రామంలో సామాజిక భద్రత పింఛను తీసుకోవడానికి వెళుతూ రోడ్డుమీద సొమ్ముసిల్లి పడిపోయి రాజమ్మ అనే మహిళ చనిపోవడం దురదృష్టకరమైన విషయమని,ఇది ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.గురువారం రాజమ్మ మృతి విషయం తెలుసుకొని ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా సామాజిక పింఛన్లను ఎన్నికల కమిషన్ ఇవ్వవద్దని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వానికి సూచించినా పెడచెవిన పెట్టి కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు నాయుడు పింఛన్లు ఇవ్వనీయకుండా చేశారని నెపం మోపుతూ సచివాలయాల వద్ద ఇవ్వాలని నిర్ణయించడం అవివేకమైన చర్య అన్నారు. కేవలం రాజకీయ లబ్ధికోసమే ప్రభుత్వం పేదలను ఇబ్బందులు పెడుతుందన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వంలో పంచాయతీ సెక్రటరీ ఒక్కడే గ్రామంలోని ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇంటి వద్దకే చేర్చేవారని,వాలంటీర్ల వ్యవస్థ తెచ్చిన తర్వాతే పింఛన్లను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారని గుర్తు చేశారు.కాగా బ్యాంకులకు సెలవు ఉన్నందు వలన మూడవ తేదీ నుంచి పింఛన్లు ఇస్తామని ప్రకటించి,ఆలోగా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పింఛన్లు ఇవ్వకుండా ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇవ్వడాన్ని ప్రభుత్వం రాజకీయంగా వాడుకోవాలని చూసిందని విమర్శించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ముగ్గురు చనిపోయారని, మండు వేసవిలో ప్రజలను ఇబ్బంది పెట్టడానికి,ప్రతిపక్షాలపైన నెపం నెట్టడానికి ప్రభుత్వం చేసిన కుట్ర అని విమర్శించారు.పింఛన్లకు చెల్లించాల్సిన డబ్బులను కాంట్రాక్టులకు దోచిపెట్టడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడం,రోజువారి ఆదాయాన్ని పించన్ దారులకు పంచుతుండటం వల్ల ఆలస్యం అవుతున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు బొంత మల్లికార్జున,మనోహర్ రెడ్డి, రాజన్న, శివకృష్ణలు పాల్గొన్నారు.

# ముగిసిన 6వ ప్రపంచ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

### బంగారు పతకాన్ని సాధించిన మణిగే భాస్కర్ నాయుడు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : 6వ ప్రపంచ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారతదేశానికి ప్రాతినిత్యం వహించి బంగారు పతకాన్ని మణిగే భాస్కర్ నాయుడు అందించారు.ఆల్ ఇండియా క్రాస్మింటన్ ఆర్గనైజేషన్ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలోని ఇండస్ వ్యాలీ స్కూల్ నందు మార్చి 31 నుండి ఏప్రిల్ 2,2024 వరకు పోటీలు జరిగాయి.ఐసిఓ 500 పాయింట్ల ప్రపంచ సిరీస్ క్రాస్మింటన్ ఛాంపియన్ షిప్ కోసం భారతదేశం,స్లోవేనియా,మారిషస్ దేశాలు ప్రాతినిధ్యం వహించాయి.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మాస్టర్ నుండి వై.హనీష్ మరియు మణిగే భాస్కర్ నాయుడు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు.50 ఏళ్ళ వయస్సు పైబడిన విభాగంలో మణిగె భాస్కర్ నాయుడు పోటీ పడి భారతదేశానికి బంగారు పతకాన్ని అందించడం గర్వకారణమన్నారు.మదనపల్లి నుండి వెళ్లి దేశానికి బంగారు పథకాన్ని సాధించి ప్రపంచపటంలో మదనపల్లి పేరును ఇనుమడింప చేసిన జాతీయ క్రీడాకారుడుగా ప్రశంసలతోపాటు అభినందనలు అందుకొంటున్నారు. క్రాస్మింటన్ లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు,యువతకు ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడం కోసం మనిగే భాస్కర్ నాయుడు మదనపల్లి నందు అకాడమీని ఏర్పాటు చేశారు.ఈ అకాడమీ ద్వారా ఇప్పటికే రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరుగుతున్న పోటీలలో తమ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులను పాల్గొనేలా ప్రోత్సహించడంతో వారు మెడళ్లను,అనేక ప్రశంసా పత్రాలను సాధించే విదంగా తీర్చిదిద్దారు.ఇందుకు ఇటీవల ముగిసిన జాతీయ స్థాయి పోటీలలో చిన్నారులు మెడల్స్ సాధించడమే నిదర్శనమన్నారు.అలాగే తనకు 50 పదుల వయసు దాటిన కూడ పోటీలకు తానేమి వెనక్కి తగ్గనని ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడాకారులకు,విద్యార్థి యువతకు ఆదర్శంగా నిలిచాడు.గ్రామీణ ప్రాంతం నుండి మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా మణిగే భాస్కర్ నాయుడు గత మూడు దశాబ్దాలకుపైగా క్రీడాకారుడిగా రాణిస్తూ మరి కొంతమంది క్రీడాకారులను తయారు చేస్తు సమాజానికి అందిస్తున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు,పెద్దలు చదువుతోపాటు పనిఒత్తిడికి లోనవుతున్నారని ఈ నేపథ్యంలో వారి మనో వికాసానికి, ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తామన్నారు.కావున చిన్ని వయస్సు నుండి క్రీడాకారులుగా రాణిస్తే ఆరోగ్యంగా ఆత్మవిశ్వాసంతో సమస్యలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతారని సూచించారు.కావున పిల్లలను క్రీడారంగంలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు.

# సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన నరేష్ కుమార్ రెడ్డి,శశాంక్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి బి.కవిత, ఆయన కుమారుడు బి.శశాంక్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి బస్సు యాత్రలో భాగంగా తిరుపతి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం బి.నరేష్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు సీఎంతోపాటు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లిలో జరిగిన మేమంతా సిద్ధం సభ దిగ్విజయం చేయడంపై సీఎం ప్రశంసించారన్నారు.తాను,తన కుమారుడు చేపట్టినటువంటి పార్టీ కార్యక్రమాలను ఆయనకు వివరించడం జరిగిందన్నారు.త్వరలో జరుగబోవు శాసన సభ ఎన్నికల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపునకు కృషి చేయాలని సూచించాలన్నారు. ముఖ్యమంత్రి ఎంతో హుందాతనం కలిగిన నాయకుడని,ఆయన మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించడం ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డితో కలిసి పనిచేయడం గర్వంగా ఉందని నరేష్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధమయ్యారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అవినీతి వైయస్సార్ సిపి ప్రభుత్వాన్ని గద్దెదించండి



కాశినాయన మండలం, మేజర్‌న్యూస్, కాశినాయన మండలం గంగనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో బద్వేలు నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజెపిల పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న బొజ్జ రోషన్న మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ విజయమ్మ హెూండా షోరూం బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాము ఇచ్చినటువంటి హామీలను కచ్చితంగా అమలుపరుస్తామని తెలియజేశారు.తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికీ ఏడాదికి రూ.15 వేలు. ఆడబిడ్డ నిధి నుంచి 18000 నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1500లు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం 20 లక్షల మంది యువతకు ఉపాధి నిరుద్యోగులకు యువగలం నిధి నుంచి నెలకు 3000 నిరుద్యోగ భృతి బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాల అండగా ఉంటామని ఇటువంటి ప్రభుత్వాన్ని గెలుపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శెట్టిపల్లి పీరామల్లి,బసిరెడ్డి రామ సుబ్బారెడ్డి, బసిరెడ్డి రమణారెడ్డి, మల్లెబోయిన సుబ్బయ్య,గోడి రమణా రెడ్డి, బిజెపి పార్టీ తరఫున మనోహర్ రెడ్డి కార్యకర్తలు గ్రామ ప్రజలు అధి కారులు అనధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయడం జరిగిందన్నారు.

# పింఛన్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించండి : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



కురబలకోట, మేజర్‌న్యూస్ : పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కురబలకోట మండలం,అంగళ్లు రైతు భరోసా కేంద్రంలో పంపిణీ చేసే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా, సచివాలయాలకు రాలేని వారికి సచివాలయ సిబ్బంది పెన్షన్ దారుల ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు.పెన్షన్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వందశాతం పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.ప్రస్తుతం పెన్షన్ల పంపిణీ 75 శాతం పూర్తయిందని 6వ తేదీ నాటికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెన్సనుదారులతో మాట్లాడి పెన్షన్లు ఎలా ఇస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.